
# మనం

కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

గురువారం | 10 | సెప్టెంబర్ | 2026 | పేజీలు: 10



## తాగు నీటి చెరువులు నింపాలి




9 లో





### స్కిల్ మంథన్ వేదికపై

# మన రైజ్..!

పి.మీరాహుస్సేన్ ఖాన్

గ్రామీణ మహిళా సాధికారతలో వినూత్న చొరవకు గుర్తింపు

జాతీయస్థాయి గౌరవం సమష్టి కృషికి దక్కిన ఫలితం

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

-విజయవాడ, మనంబ్యూరో

8 లో



9 లో

## బయోమెడికల్ వ్యర్థాలను సాధారణ వ్యర్థాలతో కలపరాదు

90 ఆసుపత్రులు, క్లినిక్లకు నోటీసులు జారీ.

వియంసి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నిర్మల గ్లోరీ

### ప్రజా సమస్యల పరిష్కారమే

# ప్రథమ ప్రాధాన్యత

8 లో




నీటి సంరక్షణ, స్వచ్ఛత, హరిత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిపెట్టండి

రైతులకు ఎరువుల కొరత లేకుండా పటిష్ట పర్యవేక్షణ

ప్రజా భద్రతపై రాజీ లేదు.. విస్తృతంగా భద్రతా తనిఖీలు నిర్వహించాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టమైన ఆదేశాలు

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పీఠం రెండవసారి ఏకగ్రీవం



**నందిగామ,సెప్టెంబర్ 9(మనం న్యూస్):** నందిగామ మండల ఆర్యవైశ్య సంఘం రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులుగా చవటనాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పబ్బతి సీతారామ గుప్తా, ప్రధాన కార్యదర్శి మహంకాళి చంద్రశేఖర్, ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కుక్కడపు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కాజా రవికుమార్, కోశాధికారి కొత్త మాస రామారావు గా నియమితులైనారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణ, నాలుగో వార్డ్ మాజీ కౌన్సిలర్ మారము అమరయ్య,ఆలయ ప్రధాన కార్యదర్శి వనమా నరసింహారావు, కోశాధికారి మారం సత్యనారాయణ ఎండి,మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

## శివనామ సంకీర్తనతో మారుమోగిన శైవక్షేత్రాలు



**నందిగామ,సెప్టెంబర్ 9(మనం న్యూస్):** నందిగామ మండలంలోని పలు శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి.. బుధవారం మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కూడలి సంగమేశ్వర స్వామి ఆలయం, గొల్లమూడి శంభు లింగేశ్వర స్వామి ఆలయం, దామలూరు రాఘవాపురం రామలింగేశ్వర స్వామి దేవాలయం, పల్లగిరి గట్టుపై భవానీ శంకర స్వామి ఆలయాలలో ఆది దేవునికి సుగంధ ద్రవ్యాలతో పంచామృత అభిషేకాలు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు.. పుష్ప బిల్వ అర్చన. పూజలు ఆయా దేవాలయాల అర్చక స్వాములు శ్రీనివాస్ శర్మ రాజేష్ శర్మ, సాయిరాం శర్మలు వేదోక్తంగా జరిగాయి. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## హామీలు అమలు చేయని కూటమి ప్రభుత్వం

- **వార్డుల్లో తాగునీటికి సైతం ప్రజల ఇబ్బందులు**
- **గడపగడపకు ప్రజా పోరు బాటలో తన్నీరు నాగేశ్వరరావు**



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 9 మనం న్యూస్:** ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని పట్టణంలోని పలు వార్డుల్లో తాగునీటికి సైతం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని 22వ వార్డు నాగమయ్య బజార్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు ప్రజా పోరుబాట కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు. వార్డులోని ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా సాకులు చెబుతూ కాలయాపన చేస్తోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, అరాచకాలను ప్రజలకు వివరిస్తూ వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో ప్రజా పోరుబాట కొనసాగిస్తున్నామని తెలిపారు. 22వ వార్డు నాగమయ్య బజార్లో తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. బ్రాహ్మణ బజార్ నుంచి నాగమయ్య బజార్ వరకు సుమారు 130 మీటర్ల పైపులైన్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ప్రజల తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. ఇంత చిన్న సమస్యను కూడా పరిష్కరించకుండా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. అదేవిధంగా వార్డులో ట్రాన్స్ఫార్మర్ కింద స్థాయిలో ఉండటం వల్ల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. సమస్యలను పరిష్కరించాల్సిన మున్సిపల్, విద్యుత్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల కనీస అవసరాలైన తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల విషయంలో ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని స్పష్టం చేశారు ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే అధికారుల తీరుపై ప్రజలతో కలిసి మరింత బలమైన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పటాన్ ఫిరోజ్ ఖాన్, జిల్లా కార్యదర్శి షేక్ జుబేర్ , మాజీ వార్డు కౌన్సిలర్ నీలం నరసింహారావు, చావా పిచ్చయ్య, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు వార్డు నాయకులు పాల్గొన్నారు.

## అంబారుపేట అభివృద్ధికి కూటమి ప్రభుత్వం మరో ముందడుగు

- **రూ.36 లక్షలతో విలేజ్ వెల్నెస్ హెల్త్ సెంటర్‌కు శంకుస్థాపన**
- **గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం**
- **ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**నందిగామ,సెప్టెంబర్ 9(మనం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో రూ.36 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న విలేజ్ వెల్నెస్ హెల్త్ సెంటర్ భవనానికి కూటమి నేతలతో కలిసి ఆమె శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులతో పాటు ప్రజారోగ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అంబారుపేటలో నిర్మించనున్న వెల్నెస్ హెల్త్ సెంటర్ ద్వారా గ్రామ ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు స్థానికంగానే అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

### ప్రజల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత

గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి, వైద్య సదుపాయాల విస్తరణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. నందిగామ నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తున్నానని తంగిరాల సౌమ్య తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నిజాయితీని నిర్బంధించవచ్చు కానీ నిజాన్ని ఎవరూ బంధించలేరు




- **మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు మూడేళ్లు**

**నందిగామ,సెప్టెంబర్9(మనం న్యూస్):**2023 సెప్టెంబర్ 9, ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఒక చీకటి అధ్యాయం. ఆధారాలు లేని ఆరోపణలతో, 73 ఏళ్ల నవ్యాంధ్ర శిల్పి నారా చంద్రబాబు నాయుడుని నంద్యాలలో అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేశారు. సొంత వివాహ వార్షికోత్సవాన్ని కూడా జరుపుకోనివ్వకుండా, 53 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైలులో నిర్బంధించారు. ఇది ఒక వ్యక్తిపై జరిగిన అన్యాయం కాదు - ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడి. ఆయన అరెస్టుతో బయటపడింది నేరం కాదు ఆయన చేసిన సేవల చరిత్ర. సాధారణంగా అరెస్టుతో ఆరోపణలే చర్చకు వస్తాయి. కానీ చంద్రబాబు విషయంలో ప్రపంచం చర్చించింది కేసులను కాదు - ఈ నేల కోసం ఆయన చేసిన కృషిని. హైదరాబాద్ను ప్రపంచ ఐటీ పటంలో నిలిపిన దూరదృష్టి, అమరావతి రాజధాని నిర్మాణ సంకల్పం,ఎపిఎస్ఎస్డిసీ ద్వారా 21 లక్షల మంది యువతకు అందించిన నైపుణ్య శిక్షణ ఇవన్నీ ప్రజల నోళ్లలో నానాయి. ఆయన దూరదృష్టితో ఎదిగిన వేలాది మంది ఐటీ యువత హైదరాబాద్ గచ్చిబౌలిలో కృతజ్ఞత సభ నిర్వహించగా, లండన్ నుంచి అమెరికా వరకు 70కి పైగా దేశాల్లో తెలుగువారు స్టాండ్ విత్ సిబిఎన్ అంటూ గళమెత్తారు. తండ్రి అరెస్టు వార్త విని కొడుకుగా నారా లోకేష్ రోడ్డుపైనే ఒంటరిగా బైఠాయించిన దృశ్యం తెలుగు జాతి హృదయాన్ని కదిలించింది. అదే సమయంలో జనసేన అధినేతపవన్ కళ్యాణ్ ఈ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించడం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఏర్పడిన బలమైన కూటమికి పునాది వేసింది.

### నందిగామ పోరాటం – చిరస్మరణీయం

ఆ 53 రోజులూ మన నందిగామ నియోజకవర్గం రాష్ట్రానికే ఉద్యమ జ్యోతిగా నిలిచింది. పోలీసు నిర్బంధాలకు భయపడకుండా మన శ్రేణులు, అక్కచెల్లెమ్మలు, రైతులు, యువత చేసిన ర్యాలీలు, దీక్షలు, ధర్నాలు నా జీవితాంతం గుండెల్లో పదిలంగా ఉంటాయి.జైలు నుంచి విడుదలైన తర్వాత చంద్రబాబు అన్న మాటలు ఈరోజుకీ మార్మోగుతున్నాయి:మీరంతా రోడ్లపైకి వచ్చి నాకోసం ప్రార్థించారు ఆ అభిమానాన్ని నేను జీవితాంతం మర్చిపోలేను.

### చివరికి నిజం గెలిచింది

కాలమే ప్రతి కుట్రకు సమాధానం చెప్పింది. ఆధారాలు లేకపోవడంతో సీఐడీ ముగింపు నివేదిక దాఖలు చేయగా, విజయవాడ ఏసీబీ కోర్టు కేసును మూసివేసింది. ఈడీ కూడా ఆయనకు ఎలాంటి పాత్ర లేదని తేల్చింది. న్యాయస్థానాల్లో కడిగిన ముత్యంలా నిలిచిన మన నాయకుడికి ప్రజలు ఓటు అనే ఆయుధంతో తిరిగి ముఖ్యమంత్రి పీఠాన్ని అందించారు.అధికారం అబద్ధానికి బలం ఇవ్వవచ్చు కానీ నిజాన్ని ఓడించే శక్తి ఏ అధికారానికీ లేదు.

### 53 క్యాండిల్స్ – 53 రోజుల పోరాటానికి సాక్ష్యం

ఆనాటి నిర్బంధానికి గుర్తుగా, ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా ఈరోజు సాయంత్రం నియోజకవర్గ, మండల పార్టీ కార్యాలయాల్లో, ప్రతి వార్డులో 53 క్యాండిల్స్ వెలిగించి ప్రజాస్వామ్య విజయాన్ని చాటుదాం.వెలిగించే ప్రతి క్యాండిల్ ఒక జ్ఞాపకం కాదు - నిజం ఎప్పటికీ ఓడిపోదన్న మన విశ్వాసానికి వెలుగు. కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేయాలని కోరుతున్నాను.

# ఆరోగ్యపరంగా ఆపదలో ఉన్న వారికి కొండంత అండగా సీఎం సహాయనిధి



- జగ్గయ్యపేట పట్టణంలో 18 మందికి రూ.9.39 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్
- బాధితుల ఇళ్లకు స్వయంగా వెళ్లి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 9: మనం న్యూస్:** ఆరోగ్యపరంగా అవసరమైన వారికి కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి అందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తన మానవతా దృక్పథాన్ని చాటుతున్నారని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిది కింద మంజూరైన 18 మందికి 9.39 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ లబ్ధిదారులకు స్వయంగా అందించారు. జగ్గయ్యపేట పట్టణానికి చెందిన 18 మంది కాకాని నగరుకు చెందిన బూరెల సంపూర్ణ 41,870. చెరువు బజారునకు చెందిన వేముల నరసింహారావు 23,420. ఉప్పతల శ్రీరాములు 30,000 రంగస్వామి బజారునకు చెందిన దేవరశెట్టి భవాని 42,074. కాకాని నగర్ కు చెందిన దుడ్డుల ప్రభాకర్ రావు 100258. సీతారామపురం నకు చెందిన కాకనబోయిన దుర్గ 30,000. అమర బోయిన రాంబాబు 1,54,142. వెంకటేశ్వర్లు 103117. మంగలి బజారునకు చెందిన రామ్ బహుదూర్ రౌల్ 109855. షేక్ సాదియా 18,460. కొలింబజార్ నకు చెందిన యాదల నాగరాజు 45000. దుర్గాపురం నకు చెందిన పఠాన్ బిజాన్బి 11,757. ప్రణీత 31377. మఠం బజారునకు చెందిన వల్లూరి రాధా 46,084. తొర్రగుంటపాలెం నకు చెందిన చిలుకూరి గోపి వర్ధన్ 33,278. గిరిజ 49258. ధనం బోర్డు కాలనీకి చెందిన బచ్చలకూర కుమారి 29461. విలియంపేట నకు చెందిన మల్లెల స్వాతి 39,729. అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు, శస్త్రచికిత్సలు చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన మొత్తం రూ.9 లక్షల 39 వేల 140 విలువైన చెక్కులను జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బాధితుల ఇళ్లకు స్వయంగా వెళ్లి అందజేశారు. వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం అయిన వైద్య ఖర్చుల వివరాలు, మెడికల్ బిల్లులను స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించారు. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా తన సిఫార్సు ద్వారా సంబంధిత అధికారులకు పంపించారు.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే తాతయ్య స్థానిక నాయకులతో కలిసి బాధితుల ఇళ్లకు వెళ్లి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా బాధితులను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయం ద్వారా వైద్య ఖర్చుల భారాన్ని కొంతమేర తగ్గించు కోవచ్చని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తాతయ్య పేర్కొన్నారు. పేదలు, మధ్యతరగతి కుటుంబాలు, రైతులు, మహిళలు, యువత, వృద్ధులు, నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య సహాయం అందించడం ద్వారా ప్రభుత్వం మానవతా దృక్పథాన్ని చాటుకుంటోందని తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, రహదారుల అభివృద్ధి, విద్యుత్, తాగునీరు, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి తదితర రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నిరంతరం కృషి చేస్తున్నారని స్థానిక నాయకులు తెలిపారు. అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తూ, నియోజకవర్గ అభివృద్ధి మరియు సంక్షేమానికి ఎమ్మెల్యే తాతయ్య ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందేలా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని స్థానికులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా అధిక మొత్తంలో సీఎం రిలీఫ్ ఫండ్ సహాయాన్ని నియోజకవర్గ ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యేగా తాతయ్య నిలుస్తున్నారని వారు పేర్కొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని, ప్రభుత్వ సహాయాన్ని అందించడమే కాకుండా బాధితులను స్వయంగా పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తాతయ్య సేవా దృక్పథాన్ని నియోజకవర్గ ప్రజలు అభినందించారు.ఈ సందర్భంగా 18 మంది కుటుంబాలకు రూ.9,39,140 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేయించి అందించినందుకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి నియోజకవర్గ ప్రజలు, బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య, కౌన్సిలర్లు నకిరకంటి వెంకట్, కర్ల శాంత కుమారి జోజి, నేతలు కాటగాని నరసింహారావు, కొంకిమళ్ళ మల్లు గారు, కటికల అనిల్, పున్నా ఉపేంద్ర, మారేపల్లి శౌరి, బాషా, పునుగుపాటి పుల్లారావు,వేముల రామకృష్ణ, పి ఎం ఎస్ ఆర్ బాబ్జీ, షేక్ ఇజాజ్, ముత్యాల వెంకటేశ్వర్లు, గోగుల సీతారాములు, మల్లెల కనకరాజు, సయ్యద్ ఉమ్మర్, సురేష్, కర్నాటి రమేష్, పణితి వెంకటేశ్వర్లు, షేక్ షబ్బు, గౌస్య, భరత జగన్,శ్రీను, కొచ్చర్ల రాముడు, కర్ల వెంకటి, షేక్ బాలిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తాడ్వాయి రమాదేవికి ఆత్మీయ సన్మానం

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 9 మనం న్యూస్:** అనంతపురం ఎమ్మెల్సీ తాడ్వాయి రమాదేవి వెంకటనారాయణ దంపతులకు జగ్గయ్యపేటలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి ఆచంట సునీత నివాసానికి బుధవారం ఎమ్మెల్సీ తాడువాయి రమాదేవి వెంకటనారాయణ దంపతులు విచ్చేసారు. ఈ సందర్భంగా ఆచంట సునీత సతీష్ దంపతులు, నియోజకవర్గ టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం చినబాబు, రాష్ట్ర సంచార జాతుల విముక్తి కన్వీనర్ తాళ్లూరి వెంకటేశ్వర్లు, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు నాయిని రజని, మాజీ కౌన్సిలర్ తాళ్లూరి సోమయ్య, కాకులపాటి కృష్ణ మోహన్, బండారు రవికుమార్ తెలుగు మహిళా ప్రతినిధులు తదితరులు వారికి స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ తాడ్వాయి రమాదేవి వెంకట నారాయణ దంపతులకు ఆత్మీయ సత్కారం చేశారు. తెలుగుదేశం పార్టీ తొలిసారిగా సామాజిక వర్గానికి చెందిన రమాదేవికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు.



# పదేళ్లుగా పడ్డ క్షోభకు నష్టపరిహారం ఇవ్వాలి

- సర్వీస్ ఇనాం భూములపై బేషరతుగా నిషేధం ఎత్తివేయాలి
- రాష్ట్ర రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ధరణికోట వెంకటరమణ డిమాండ్

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 9 మనం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం సర్వీస్ ఇనాం భూములపై విధించిన నిషేధాన్ని బేషరతుగా ఎత్తివేయాలని రాష్ట్ర రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు, విద్యావేత్త, ప్రముఖ జియాలజిస్ట్ ధరణికోట వెంకటరమణ డిమాండ్ చేశారు.పదేళ్లుగా ఇనాం బాధితులు ప్రభుత్వ నిర్ణయంలో జాప్యం కారణంగా పడుతున్న మానసిక వేదనకు పరిహారం కూడా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం జగ్గయ్యపేట ఎన్టీఆర్ సర్కిల్లో ఇనాం భూ బాధితుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న మూడో రోజు రిలే నిరాహార దీక్షలను ధరణికోట జగ్గయ్యపేట రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ధారా వినోద్ బాబు, సెక్రటరీ మరియదాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన తప్పిదానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించి భూముల నిషేధంపై ఎత్తివేయాలని డిమాండ్ చూశారు. పదేళ్లుగా బాధితులు ప్రభుత్వాలు చుట్టూ తిరుగుతున్న స్పందించకపోవడంతో రోడ్డు పైకి వచ్చి ఆందోళన చేయాల్సిన దీనస్థితికి రావటం దారుణ మని, ప్రజాస్వామ్యంలో ఈ తరహా పాలనకు చోటు లేదని చెప్పారు. జగ్గయ్యపేటలోని 900 రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాల మద్దతు ఉంటుందని వారు చెప్పారు.

## చెవిలో పువ్వుతో నిరసన

పదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమస్యను పరిష్కరిస్తాయని నమ్మామని వారు మాత్రం తమ చెవులో పూలు పెట్టి మభ్యపెట్టి కాలహరణం చేశారని ఇనాం భూభాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు . చెవిలో పువ్వులు పెట్టుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఎలాంటి నష్టం లేకున్నా కోటి మంది బాధితుల సమస్యను పరిష్కరించేందుకు మనసు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సర్వీస్ ఇనాంబు బాధితుల సంఘం ప్రతినిధులు ఎలవర్తి అచ్యుతరామయ్య, గద్దె సుధీర్, కాకరపర్తి వెంకట రమేష్, కుక్కడపు ప్రసాద్, నూకల బాలకృష్ణ, కళ్యాణం మురళి, యలవర్తి శరత్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ బి వి సత్యనారాయణ, సెక్రటరీ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు జీవరత్నం, సభ్యులు దానయ్య, భాగ్యరాజా, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజా కవి కాళోజీ నారాయణరావు 112 వ జయంతి

**నందిగామ,సెప్టెంబర్ 9(మనం న్యూస్):** నందిగామ శాఖ గ్రంధాలయం నందు ప్రజా కవి కాళోజీ నారాయణరావు 112 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.గ్రంథాల అధికారి మాట్లాడుతూ తల్లి రమాబాయి, తండ్రి రంగారావు దంపతులకుకాలోజి నారాయణరావు 1914 సెప్టెంబర్ 9న కర్ణాటకలో జన్మించినారని, తెలంగాణలో ఉన్న వరంగల్ లో వారి తండ్రి కర్ణకం చేయడం వల్ల వరంగల్ లో నివాసం ఉన్నారు. కాళోజి ఉత్తమ అనువాద రచయిత, రాజకీయ వింధ్య కవిత్వం రంగంలో కాళోజి దిట్ట, ఇతనని తెలంగాణ గ్రాండ్ ఓల్ మాన్ ఆఫ్ తెలంగాణ గా పిలుస్తారు. కాళోజి అక్షర రూపం దాల్చిన సిరా చుక్క లక్ష మెదడులను కదలిక, కాలంబు రాగానే కాటేసి తీరాలి, ఇతని నినాదాలు పుట్టుక నిధి, చావు నీది మధ్యలో బతకంతా దేశానిది అని నినాదించినారు, కాకతీయ యూనివర్సిటీ ఇతనికి గౌరవ డాక్టరేట్ అవార్డు ఇచ్చినది, భారత ప్రభుత్వం 1992లో పద్మ విభూషణ అవార్డుచే సత్కరించినది, 2002 నవంబర్ 13న మరణించినారని, తెలంగాణ ప్రభుత్వం కాళోజి జయంతి అయిన సెప్టెంబర్ 9న తెలంగాణ భాషా దినోత్సవం గా ప్రకటించినది గ్రంథాలయ అధికారి రామచంద్రుడు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ పాఠకులు ఆంజనేయులు, బాణావత్తుల డోల నాయక్, గోపాలకృష్ణ, విద్యార్థులు పాల్గొని కాళోజి చిత్రపటానికి పుష్పాలు వేసి నివాళులర్పించినారు.



# కోదండ రామస్వామి ఆలయ నిర్మాణం కొరకు రెండు లక్షల రూపాయల విరాళం




నందిగామ,సెప్టెంబర్ 9(మనం న్యూస్): నందిగామ మండలం కేత వీరునిపాడు గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు నిధులతో నిర్మాణం చేపడుతున్న కోదండ రామస్వామి ఆలయానికి గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు ఏలూరి కిరణ్, అనిత దంపతులు తన తండ్రి, మామయ్య అయినా ఏలూరి సత్యనారాయణ ద్వారా బుధవారం రెండు లక్షల రూపాయల చెక్కును గ్రామ నాయకుడు నెలకుదిటి నాగేశ్వరరావు, ఆలయ నిర్మాణం కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ నిర్మాణా అభివృద్ధి పనుల కు సహాయ సహకారాలు అందించిన ఏలూరి సత్యనారాయణ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రహదారుల పున ర్నిర్మాణానికి రూ.100 కోట్ల ప్రతి పాదనలు



**మైలవరంసెప్టెంబర్ 09 మనం న్యూస్ :** స్థానిక నియోజకవర్గం లో రహదారులు, బ్రిడ్జిల అభివృద్ధికి రూ.100 కోట్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ప్రతిపాదనలు అందించినట్లు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ చిలుకూరు వారి గూడెం సమీపంలో బ్రిడ్జి, ఓబులాపురం వద్ద మరో బ్రిడ్జి, రుద్రవరం - కుదప మధ్యలోని బ్రిడ్జితో పాటు రెడ్డిగూడెం మెయిన్ రోడ్డు నుంచి విస్సన్నపేట వరకు ఉన్న రహదారిని విస్తరించి కొత్త రహదారిగా నిర్మించేందుకు ప్రతిపాదన లు ఇచ్చినట్లు చెప్పారు. ఈ ప్రతిపాదనలకు సంబంధించి అతి త్వరలో రూ.100 కోట్ల నిధులు మంజూరు కానున్నట్లు ప్రాథమిక సమాచారం అందిందని తెలిపారు. పాలనాపరమైన అనుమతు లు వచ్చిన వెంటనే పూర్తి వివరాలను ప్రజలకు తెలియజేస్తానన్నారు. ఈ పనులు పూర్తయితే నియోజకవర్గ వ్యాప్తంగా రహదారుల పునర్నిర్మాణం 100 శాతం పూర్త వుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజక వర్గంలో చిన్నచిన్న అభివృద్ధి పనులను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందన్నారు. లీడర్ షిప్ కాంక్లేవ్లో ప్రతి శాసనసభ్యుడికి రూ.కోటి నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులతో ఎస్సీ, బీసీ కాలనీల్లో పైప్లైన్ సమస్యలు, ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ లైన్ల సమస్యలు తదితర స్థానిక సమస్యలను పరిష్కరిస్తా మని చెప్పారు. పట్టణంలో ఎల్బీఆర్సీఈ నుంచి బైపాస్ రోడ్డు కలిసే వరకు ఉన్న ప్రధాన రహదారి అభివృద్ధి పనులను ఇప్పటికే పూర్తి చేశామని గుర్తుచేశారు. పట్టణంలో దాదాపు 85 శాతం అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా మార్చినట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో పట్టణంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.2.5 కోట్లకు పైగా నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. దేవుడి చెరువు ప్రాంతంలో పదుల సంఖ్యలో రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని, మిగిలిన ప్రాంతాల్లోనూ రోడ్డు పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామని తెలిపారు. ఎస్సీ కాలనీలో గతంలో రూ.50 లక్షలతో ప్రారంభమై మధ్యలో నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అదనంగా రూ.20 లక్షలు కేటాయించి నట్లు చెప్పారు. ఆ పనుల ను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. యాదవుల ప్రాంతంలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ పనులు దాదాపు పూర్తయ్యాయని, త్వరలో ప్రారంభోత్సవం చేయనున్నట్లు వెల్లడిం చారు. నియోజకవర్గ అభివృద్ధిలో రహదారులు, బ్రిడ్జిలు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం వంటి పనులను దశల వారీగా పూర్తి చేస్తున్నామని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు తెలిపారు.

# 'పెలికాన్' గాల్వనైజ్డ్ స్టీల్ బ్రాండ్ ఆవిష్కరణ



**గాంధీనగర్ సెప్టెంబర్ 9 మనం న్యూస్:** నిర్మాణం, మౌలికసదుపాయాలు, తయారీ, ఇంజనీరింగ్ రంగాల అవసరాలను తీర్చేందుకు ఆర్సెలర్మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా (ఏఎం/ఎన్ఎస్ ఇండియా) 'ఏఎం/ఎన్ఎస్ పెలికాన్' పేరుతో ప్రీమియం గాల్వనైజ్డ్ స్టీల్ బ్రాండ్ను ప్రారంభించింది. తుప్పు, క్షయం నుంచి రక్షణతోపాటు ఎక్కువకాలం మన్నిక, తక్కువ నిర్వహణ అవసరమయ్యే ఉక్కు పరిష్కారాలను అందించడమే దీని లక్ష్యమని సంస్థ తెలిపింది. భారత్లో గాల్వనైజ్డ్ స్టీల్ మార్కెట్ 2025లో సుమారు 76.5 లక్షల టన్నులుగా ఉందని, 2030 వరకు ఏటా 8 శాతం వృద్ధి చెందుతుందని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో పెరుగుతున్న డిమాండ్ను దృష్టిలో పెట్టుకుని పెలికాన్ను అభివృద్ధి చేసినట్లు పేర్కొంది. ఏకరీతి పూత నాణ్యత, అధిక తుప్పు నిరోధకత, మెరుగైన రూపం, తయారీ సౌలభ్యం దీని ప్రత్యేకతలని వివరించింది. పైకప్పు నిర్మాణ భాగాలు, గొట్టాలు, ఎయిర్ కండిషనింగ్, వెంటిలేషన్ వ్యవస్థలు, కేబుల్ ట్రేలు, కంచెలు, ఫర్నిచర్, డ్రమ్ములు, బారెల్స్, ఇతర ఇంజనీరింగ్ అవసరాల్లో దీనిని వినియోగించవచ్చని తెలిపింది. ఏఎం/ఎన్ఎస్ ఇండియా సేల్స్, మార్కెటింగ్ డైరెక్టర్, వైస్ ప్రెసిడెంట్ రంజన్ ధర్ మాట్లాడుతూ.. వినియోగదారుల నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా విలువ ఆధారిత ఉక్కు పరిష్కారాలకు డిమాండ్ పెరుగుతోందన్నారు. దేశవ్యాప్తంగా సంస్థ పంపిణీ వ్యవస్థ ద్వారా పెలికాన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# ప్రపంచవ్యాప్తంగా టీడీపీ బలోపేతమే లక్ష్యం

- **ఎన్ఆర్ఐ గ్లోబల్ టీడీపీ నూతన కార్యవర్గానికి ఘనంగా ప్రమాణస్వీకారం**
- **సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**అమరావతి,సెప్టెంబర్ 9(మనం న్యూస్):** ప్రపంచవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఎన్ఆర్ఐ టీడీపీ కార్యకర్తలు, నాయకుల పాత్ర కీలకమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. అమరావతిలో నిర్వహించిన ఎన్ఆర్ఐ గ్లోబల్ టీడీపీ కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆమె పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.వివిధ దేశాల నుంచి అమరావతికి విచ్చేసిన ఎన్ఆర్ఐ గ్లోబల్ టీడీపీ కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతనంగా ఎంపికైన సభ్యులతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రమాణస్వీకారం చేయించారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి చేరువ చేయడంతో పాటు, రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాసాంధ్రుల భాగస్వామ్యాన్ని మరింత పెంచే దిశగా గ్లోబల్ టీడీపీ కార్యవర్గం పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఎన్ఆర్ఐ విభాగం ఎప్పటి నుంచో బలమైన అండగా నిలుస్తోందని, పార్టీ కోసం విదేశాల్లో ఉంటూనే కష్టపడి పనిచేస్తున్న ప్రతి కార్యకర్త అభినందనీయుడని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ఈ ప్రగతి సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లడంలో ఎన్ఆర్ఐ టీడీపీ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, పెట్టుబడులు, అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. విదేశాల్లోని తెలుగు ప్రజలను రాష్ట్ర అభివృద్ధితో అనుసంధానం చేస్తూ, 'ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి - ప్రవాసాంధ్రుల భాగస్వామ్యం' అనే స్ఫూర్తితో గ్లోబల్ టీడీపీ ముందుకు సాగాలని ఆమె సూచించారు. నూతన కార్యవర్గ సభ్యులకు మరోసారి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే సౌమ్య పార్టీని అంతర్జాతీయ స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

# చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తితో పలు ప్రాంతాలకు తాగు, సాగునీరు



- **ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు**

**మైలవరం సెప్టెంబర్ 09 మనం న్యూస్ :** చింతలపూడి ఎత్తిపోతల పథకం తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపు, దార్శనికతతో ప్రారంభ మైందని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును కూడా చంద్రబాబు నాయుడు హయాంలో రూ.4,500 కోట్లతో ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. అయితే ప్రభుత్వం మారిన తర్వాత గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకపోవడంతో ప్రాజెక్టు పనులు ఆలస్యమయ్యా యని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం భూవివాదాలు, అటవీ శాఖకు సంబంధించిన సమస్యలు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ)లో ఉన్న సమస్యలను పరిష్క రించి చింతలపూడి ఎత్తి పోతల పథకం పనుల ను తిరిగి ప్రారంభిం చిందని తెలిపారు. ఇటీవల రూ. 500 కోట్లు కేటాయించి పనులను వేగవంతం చేసినట్లు పేర్కొన్నారు. 2019 నుంచి 2024 వరకు ప్రాజెక్టులో 0.01 శాతం కూడా పనులు జరగలేదని, ప్రస్తుతం పనులను పూర్తి చేసి 2028 నాటికి ప్రాజెక్టు ను పూర్తిస్థాయిలో అందు బాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఇటీవల ఇబ్రహీంపట్నం వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా 2028 నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం చేశారని పేర్కొన్నారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు సుమారు 80 నుంచి 90 శాతం వరకు పూర్తయ్యాయ ని, మిగిలిన పనులు అనంతరం నిలిచిపోయా యని తెలిపారు. పట్టిసీమ ప్రాజెక్టును అప్పట్లో విమర్శించినప్పటికీ, నేడు ఆ ప్రాజెక్టు ప్రాధాన్యత స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షాలు తక్కువగా ఉన్న ప్పటికీ కృష్ణా డెల్టాను కాపాడటంలో గోదావరి జలాలు కీలక పాత్ర పోషించాయని తెలిపారు. స్థానికంగా కేవలం 6 టీఎంసీల నీరు లభించగా, మిగిలిన 40 టి.ఎం.సీల నీటిని గోదావరి నుంచి తీసుకువచ్చి కృష్ణా డెల్టాకు అందించామని పేర్కొన్నా రు. చింతలపూడి ఎత్తి పోతల పథకం పూర్తయితే నియోజకవర్గానికే కాకుండా తిరువూరు, నూజివీడు, గన్నవరం, పశ్చిమ గోదావరి జిల్లాలోని పలు ప్రాంతాల కు, నందిగామ నియోజక వర్గంలోని వీర్లపాడు, కంచికచర్ల మండలాలతో పాటు మరికొన్ని ప్రాంతాలకు తాగునీరు, సాగునీరు అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తెలిపారు.

# నియోజకవర్గంలో కూటమి అభ్యర్థులను 100 శాతం గెలిపిస్తాం

- **ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**



**మైలవరం సెప్టెంబర్ 09 మనం న్యూస్:** మీడియాతో సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ, రిజర్వేషన్లు, కూటమి అభ్యర్థుల విజయంపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగపరమైన ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ సంయుక్తంగా నిర్వహించే ఎన్నికల అభ్యర్థుల రిజర్వేషన్ల ప్రక్రియకు సంబంధించి తమకు ఇప్పటివరకు ఎలాంటి సమాచారం లేదని తెలిపారు. ఎలాంటి రిజర్వేషన్లు వచ్చినా, 2024 ఎన్నికల్లో కూటమి పార్టీలన్నీ కలిసి పనిచేసిన విధంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సమన్వయం తో పనిచేస్తామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసినా, కూటమి తరపున ఎవరైనా పోటీ చేసినా 100 శాతం విజయమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. గ్రామాల్లో పార్టీ నిర్ణయించిన అభ్యర్థులకు వ్యతిరేకంగా ఎవరైనా పనిచేసినా, సహకరించక పోయినా కఠిన చర్యలు తప్పవని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పనిచేసే వారిని శాశ్వతంగా పార్టీ నుంచి తొలగిస్తామని చంద్రబాబు హెచ్చరించారని తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో గ్రామ పార్టీ నాయకత్వానికి ప్రాధాన్యత ఉంటుందని, గ్రామ నాయకులు సూచించిన అభ్యర్థుల వివరాలను పార్టీ అధిష్టానానికి తెలియ జేస్తామని చెప్పారు. అనంతరం ఐవీఆర్ కాల్స్ వంటి ప్రక్రియల ద్వారా అభిప్రాయాలు సేకరించి పార్టీ తుది నిర్ణయం తీసుకుంటుందని వివరించారు. పార్టీ పట్ల నిబద్ధత, ప్రజల్లో ఉన్న పలుకుబడి, గెలుపు సామర్థ్యాన్ని ప్రాతిపదికగా చేసుకుని 100 శాతం ఏకాభిప్రాయంతో అభ్యర్థు లను నిర్ణయిస్తా మని, ఇందులో ఎలాంటి రాగ ద్వేషాలకు తావు ఉండదని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు స్పష్టం చేశారు. నియోజక వర్గంలో మున్సిపాలిటీ నుంచి జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల వరకు కూటమి సమన్వయంతో ముందుకు సాగుతుందని తెలిపారు. ఏ గ్రామం, ఏ మండలం ఏ మిత్రపక్షానికి రిజర్వేషన్ లేదా అవకాశం కేటాయించినా, ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా కూటమి అభ్యర్థులను 100 శాతం గెలిపించుకునేలా పనిచేస్తామని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు.

# స్వచ్ఛ భారత్లో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో ఆకట్టుకునే గోడ చిత్రాలు




**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 09, మనం న్యూస్:** స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయ పరిసరాలను సుందరీకరించడంతో పాటు ప్రజల్లో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ మరియు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో నూతనంగా ఏర్పాటు చేసిన గోడ చిత్రాలను మున్సిపల్ కమిషనర్ పి.వి.వి.డి. ప్రసాద్ బుధవారం పరిశీలించారు. జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మరియు మున్సిపల్ కమిషనర్ పి.వి.వి.డి. ప్రసాద్ సూచనలు, ఆదేశాల మేరకు ఈ గోడ చిత్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మున్సిపల్ కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడంతో పాటు గోడ చిత్రాల ద్వారా ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అభినందనీయమని తెలిపారు. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా చిత్రాల రూపంలో వివరించడం ద్వారా అవగాహన మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని, ప్లాస్టిక్ రహిత పట్టణ నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని కమిషనర్ ప్రసాద్ సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయాలని ఆయన కోరారు. పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొంటూ, స్వచ్ఛమైన జగ్గయ్యపేట నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వి. నాగరాజు ,జే ఏ ఓ రాజు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు న్యాయం చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ

- **ఎమ్మెల్సీ దాల్వాయి రమాదేవి**
- **ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ దాల్వాయి రమాదేవి**



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 9: మనం న్యూస్:** కార్యకర్తలకు న్యాయం చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ఎమ్మెల్సీ దాల్వాయి రమాదేవి అన్నారు. బుధవారం పట్టణానికి విచ్చేసిన ఎమ్మెల్సీ రమాదేవి శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన దాల్వాయి రమాదేవి బుధవారం జగ్గయ్యపేట పట్టణంలోని శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వారి సతీమణి శ్రీదేవి అమ్మాజీ దంపతులు, యువనేత నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరామ్ ధనుంజయ (చినబాబు) ఎమ్మెల్సీ దాల్వాయి రమాదేవి ని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి, ఎమ్మెల్సీగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ దాల్వాయి రమాదేవి మాట్లాడుతూ కార్యకర్తలకు న్యాయం చేయగలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఒక పార్లమెంట్ అధ్యక్షురాలిగా పనిచేసిన తనను ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, మంత్రి నారా లోకేష్ కి దక్కుతుందని తెలిపారు. ఎన్నికల ముందు బీసీ వడ్డెర సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత నారా లోకేష్ కే దక్కుతుందని ఆమె పేర్కొన్నారు. కార్యకర్తలకు గుర్తింపు, బాధ్యతలు కల్పిస్తూ ముందుకు తీసుకెళ్తున్న తెలుగుదేశం పార్టీలో పనిచేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని, ప్రజల సమస్యలను తెలుసుకుని వారి కష్టాలను తీర్చేందుకు తన వంతు కషి చేస్తానని ఎమ్మెల్సీ దాల్వాయి రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు తెలుగుదేశం నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

# సీతారాంపురం తండాలో పోలీసుల ఆధ్వర్యంలో పల్లె నిద్ర



**మైలవరం సెప్టెంబర్ 09 మనం న్యూస్ :** స్థానిక మండలం సీతారాం పురం తండా పంచాయతీ లో పోలీసుల ఆధ్వర్యంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సీఐ, ఎస్ఐ పాల్గొని గ్రామస్థులతో మమేకమై వారి సమస్య లను తెలుసుకున్నారు. గ్రామ పెద్దలు కుమార్ రెడ్డి, సురేష్ రెడ్డితో పాటు సీతా రాంపురం తండా పంచాయ తీకి చెందిన పలువురు గ్రామ పెద్దలు మరియు ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భం గా గ్రామస్థులకు పలు ముఖ్యమైన అంశాలపై పోలీసు అధికారులు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అవగాహన:ఆన్లైన్ మోసాలు, ఓటీపీ మోసాలు, ఫేక్ లింకులు, ఫేక్ ఇన్వెస్ట్మెంట్ ఆఫర్లు, బ్యాంకింగ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ, ఏటీఎం పిన్, పాస్వర్డ్, బ్యాంక్ ఖాతా వివరాలను ఇతరులకు తెలియజేయ వద్దని తెలిపారు.

**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు:**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యల కు పాల్పడవద్దని, పుకార్లు మరియు రెచ్చగొట్టే ప్రచారా లను నమ్మవద్దని సూచిం చారు. ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవిస్తూ ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందు కు పోలీసులకు సహకరిం చాలని కోరారు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం మరియు నిర్లక్ష్యపు డ్రైవింగ్కు దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని అవగాహన కల్పించారు. మహిళలు మరియు బాలికల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలపై వేధింపులు, ఈవ్టీజింగ్, స్టాకింగ్, గృహ హింస తదితర ఘటనలు చోటుచేసుకున్నప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించా రు. మహిళలు, బాలికల పట్ల ప్రతి ఒక్కరూ గౌరవంగా వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రజలకు పోలీసులకు మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడం, గ్రామస్థుల సమస్యలను తెలుసుకోవడం, నేరాల నివారణకు ప్రజల భాగ స్వామ్యాన్ని పెంపొందిం చడం పల్లె నిద్ర కార్య క్రమం ప్రధాన ఉద్దేశ్య మని తెలిపారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, ఏదైనా అనుమానాస్పద కార్య కలాపాలు లేదా నేరాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని గ్రామ స్థులకు సూచించారు.

# నిజం గెలిచింది.. న్యాయం నిలిచింది

- **ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**
- **చంద్రబాబు నాయుడుఅరెస్టుకు మూడేళ్ల పూర్తి**
- **53 రోజుల నిర్బంధాన్ని స్మరించుకుంటూ53 దీపాలు వెలిగించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 9: మనం న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు మూడేళ్లు పూర్తైన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'నిజం గెలిచింది' కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలోని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రబాబు నాయుడు 53 రోజుల పాటు నిర్బంధంలో ఉన్న కాలాన్ని గుర్తు చేసుకుంటూ 53 దీపాలను వెలిగించారు. ప్రతి దీపం ఆయన నిర్బంధంలో గడిపిన ఒక్కో రోజుకు ప్రతీకగా నిలిచేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య , మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పార్టీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు నాయుడు పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తన పోరాటాన్ని ఎప్పుడూ ఆపలేదని పేర్కొన్నారు. ఆయన ను అరెస్టు చేసి 53 రోజుల పాటు నిర్బంధించిన సమయంలో రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఐక్యంగా నిలిచి తమ సంఘీభావాన్ని చాటారని గుర్తు చేశారు. అన్యాయం, అణచివేత ఎంతకాలం కొనసాగినా సత్యాన్ని శాశ్వతంగా ఓడించలేరు. చివరికి నిజమే గెలుస్తుంది.. న్యాయమే నిలుస్తుంది అని ఎమ్మెల్యే తాతయ్య పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టు సమయంలో ఎదురైన పరిస్థితులు, 53 రోజుల జైలు జీవితం, పార్టీ శ్రేణులు ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిర్వహించిన నిరసనలు, అప్పటి రాజకీయ పరిణామాలను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు. కష్టకాలంలో పార్టీ శ్రేణులకు చంద్రబాబు నాయుడు అందించిన ధైర్యం, పోరాట స్ఫూర్తి నేటికీ ప్రతి కార్యకర్తకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం చంద్రబాబు నాయుడు అరెస్టు, 53 రోజుల నిర్బంధం, అప్పటి రాజకీయ పరిణామాలు, పార్టీ శ్రేణులు చేపట్టిన ప్రజాస్వామ్య పోరాటాలపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 'నిజం గెలిచింది' కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జ్లు, యూనిట్ ఇన్చార్జ్లు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తే ఉపేక్షిం చేది లేదు



**మైలవరం సెప్టెంబర్ 09 మనం న్యూస్:** అనుమతించిన పరిమితికి మించి లోడు వేసి, ఇతర వాహనదారులు, పాదచారు ల ప్రాణాలకు ప్రమాదం కలిగించేలా వాహనాలు నడిపితే చట్టప్రకారం క్రిమిన ల్ చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు కొత్తూరి హెచ్చరిం చారు. లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు తదితర సరకు రవాణా వాహనాల్లో అధిక బరువు తరలించడం, అనుమతించిన ఎత్తు, వెడల్పులను మించి సరుకు పేర్చడం, కర్రలు, ఇనుప కడ్డీలు తదితర సామగ్రిని ప్రమాదకరంగా బయటకు పొడుచుకొచ్చేలా ఉంచడం వల్ల తీవ్ర ప్రమాదాలు సంభ వించే అవకాశం ఉంది అన్నారు. సరుకును సరిగా బిగించకుండా తరలిస్తే అది రోడ్డుపై పడిపోవడం, వాహనం అదుపుతప్పడం లేదా బోల్తా పడటం ద్వారా ఇతరుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని వివరించారు. ఇలాంటి ఉల్లంఘనలకు జరిమానా లతోపాటు, ప్రజల ప్రాణాల కు ముప్పు కలిగించే నిర్లక్ష్య పు లేదా ప్రమాదకర చర్య లు ఉన్నప్పుడు సంబంధిత చట్ట నిబంధనల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డ్రైవర్లతోపాటు బాధ్యులైన వాహన యజమానులపైనా వారి పాత్రను బట్టి చట్ట పరమైన చర్యలు తీసు కుంటామన్నారు. మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇటువంటి ఉల్లంఘనలపై ప్రత్యేక తనిఖీలు చేపడతామన్నారు. అదనపు లాభం కోసం అధిక లోడు వేసి ప్రజల ప్రాణాలను పణంగా పెట్టొద్దు. రహదారి భద్రత విషయంలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదు అని సీఐ స్పష్టం చేశారు.

# నిజం గెలిచిన రోజు ఎమ్మెల్యే వసంత



మైలవరం సెప్టెంబర్ 09 మనం న్యూస్ : మూడు సంవత్సరాల క్రితం సెప్టెంబర్ 9న అప్పటి ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేసిన ఘటన ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయిందని ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. అదే సమయంలో ఆ ఘటన ప్రజాస్వామ్య పరిరక్షణకు, నిజం గెలిచే దిశగా జరిగిన పరిణామాల కు నాంది పలికిన రోజుగా కూడా చరిత్రలో నిలిచింది అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించి న మీడియా సమావేశంలో వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ, ప్రజల కోసం పర్యటిస్తున్న చంద్రబాబు నాయుడి ని అర్ధరాత్రి సమయంలో అక్రమంగా అరెస్టు చేసి 53 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉంచారని ఆరోపించారు. రాజకీయ కక్షతోనే ఆయనపై కేసులు పెట్టి, అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడి పై కేసు నమోదు చేసిన సమయంలో వందల కోట్ల రూపాయల అక్రమాలు జరిగాయని ఆరోపణలు చేసినప్పటికీ, అనంతరం దర్యాప్తు, న్యాయ ప్రక్రియ లో ఆ ఆరోపణలకు సంబంధించి అనేక అంశాలు మారిపోయాయని వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు. యువతకు, ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయాలను నేరాలుగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందని అన్నారు. చంద్ర బాబు అరెస్టు సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు పెద్ద ఎత్తున స్పందించి ఆయన కు అండగా నిలిచారని తెలిపారు. కర్ణాటక, తమిళ నాడు, తెలంగాణతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు కూడా నైతిక మద్దతు ప్రకటించి నిరసనలు, దీక్షలు చేపట్టార ని గుర్తుచేశారు. చంద్రబాబు ని 53 రోజుల పాటు జైలులో ఉన్న సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, టీడీపీ శ్రేణులు ఉద్యమించా యని, అక్టోబర్ 31న ఆయన విడుదలయ్యే వరకు ఆ ఉద్యమం కొనసాగిందన్నారు. స్థానిక నియోజకవర్గంలోనూ అండగా నిలిచాం. చంద్ర బాబు అరెస్టుకు నిరసనగా నియోజక వర్గంలోనూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసనలు, ధర్నాలు, నిరాహార దీక్షలు నిర్వహించాయని ఎమ్మెల్యే తెలిపారు. అప్పట్లో తాను ప్రతిపక్ష శాసనసభ్యుడిగా ఉన్నప్పటికీ ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా వ్యవహరించానన్నారు. చంద్రబాబు అరెస్టును సమర్థిస్తూ అప్పటి అధికార పార్టీ శాసనసభ్యులతో ప్రెస్మీట్లు నిర్వహించాలని పార్టీ నుంచి సూచనలు, పాంప్లెట్లు వచ్చినప్పటికీ తాను ఎక్కడా ఒక్క ప్రెస్మీట్ కూడా పెట్టలేదని వసంత కృష్ణప్రసాదు స్పష్టం చేశారు. నియోజకవర్గంలో చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా జరిగిన ధర్నాలు, నిరసనలను అడ్డుకునే ప్రయత్నం కూడా తాను చేయలేదన్నారు. గొల్లపూడిలో టీడీపీ నాయకులు, మహిళలు నిర్వహించిన కాగడాల ప్రదర్శన సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలను కూడా ఆయన ప్రస్తావించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును గౌరవించా ల్సిన అవసరం ఉంది అన్నారు.

### పవన్ కల్యాణ్ మద్దతు కీలకం

చంద్రబాబు అరెస్టు సమయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆయనకు అండగా నిలిచారని వసంత కృష్ణప్రసాదు తెలిపారు. చంద్రబాబుకు మద్దతు తెలిపేందుకు పవన్ కల్యాణ్ విమానాశ్రయానికి వెళ్లేందుకు ప్రయత్నించిన సమయంలో అడ్డంకులు ఎదురైనా, చివరకు ఆయన చేరుకుని చంద్రబాబు కి మద్దతు ప్రకటించారని చెప్పారు. ఆ సమయంలో ఏర్పడిన రాజకీయ పరిణామాలు భవిష్యత్తులో కూటమి ఏర్పాటుకు బీజం వేశాయని పేర్కొన్నారు.

చంద్రబాబు అరెస్టు అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో పెరిగిన ఆగ్రహం, ఉద్యమం అప్పటి ప్రభుత్వ పతనానికి నాంది పలికిం దని వసంత కృష్ణప్రసాదు వ్యాఖ్యానిం చారు. అధికారంలో ఉన్న వారు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలనే విషయానికి ఈ ఘటన సజీవ ఉదాహర ణగా నిలిచిందన్నారు.

### నిజమే గెలిచింది.. న్యాయమే గెలిచింది

చంద్రబాబు అరెస్టు వ్యవహారంలో న్యాయ పోరాటం సుదీర్ఘమైన ప్రక్రియ అని, కోర్టుల తీర్పులపై తాము వ్యాఖ్యానించదలుచుకోలేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అయితే కాలపరీక్షలో చివరకు నిజమే గెలిచిందని, న్యాయమే గెలిచిందని అన్నారు. ఈ ఏడాది జనవరిలో ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్లో చంద్రబాబు నాయుడి కి ఈ కేసులో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవని పేర్కొన్నట్లు వసంత కృష్ణప్రసాదు తెలిపారు. దీనివల్ల చంద్రబాబు అరెస్టు సందర్భంగా చేసిన ఆరోపణ లపై మరింత స్పష్టత వచ్చిందన్నారు.

### 53 కొవ్వొత్తులతో సంఘీభావం

చంద్రబాబు నాయుడి ని 53 రోజుల పాటు జైలులో ఉంచినందుకు గుర్తుగా సెప్టెంబర్ 9న సాయంత్రం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యాలయాలు, ఇళ్ల వద్ద 53 కొవ్వొత్తులు వెలిగించి ఆయనకు సంఘీభావం తెలపాలని ప్రజలకు, టీడీపీ శ్రేణులకు వసంత కృష్ణ ప్రసాదు పిలుపునిచ్చారు. వ్యక్తిగత దాడులు, వ్యక్తిగత ద్వేషాలకు ప్రజాస్వామ్యం లో స్థానం లేదని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. చంద్రబాబు అరెస్టు సమయంలో ప్రజలు ఆయన వెనుక నిలబడటం ద్వారా ప్రజాస్వామ్య శక్తిని చాటారని పేర్కొన్నారు.

### జగన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఇప్పటికైనా తన తప్పును గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వసంత కృష్ణప్రసాదు డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడి ని ఉద్దేశపూర్వకం గా, రాజకీయ దురుద్దేశంతో అరెస్టు చేశారని ఆరోపించారు. అధికారంలో ఉన్న సమయంలో వచ్చిన రాజకీయ బలాన్ని ఆధారంగా చేసుకుని ప్రతిపక్ష నాయకుడిపై చర్యలు తీసుకోవడం ఎంతటి ప్రతికూల ఫలితాలకు దారితీస్తుందో చంద్రబాబు అరెస్టు ఘటన నిరూపించిందన్నారు. ప్రజలు అన్నింటినీ గమనించి తగిన విధంగా స్పందించారని చెప్పారు. చంద్రబాబు నాయుడి అరెస్టు అనంతరం రాష్ట్ర ప్రజలు, తెలుగు ప్రజలు, టీడీపీ శ్రేణులు చూపిన ఐక్యతే చివరకు నిజం, న్యాయం గెలిచే పరిస్థితు లకు దారితీసిందని వసంత కృష్ణప్రసాదు అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, న్యాయాన్ని గౌరవిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ మీడియా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# లక్ష్మీ నరసింహ కళ్యాణ మండపం ప్రారంభం



మైలవరం సెప్టెంబర్ 09 మనం న్యూస్ : ఎన్టీఆర్ జిల్లా లో శ్రీ లక్ష్మీ నరసింహ కళ్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ, సుమారు 700 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించు కోవడం సుకృతమన్నారు. స్వామివారి ఆశీస్సులు కూటమి ప్రభుత్వంపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కళ్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. దేవాదాయ శాఖను నిర్వహించే బాధ్యతను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనకు అప్పగించడం అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి తెలిపారు. సుదీర్ఘ రాజకీయ, పరిపాలనా అనుభవం కలిగిన చంద్ర బాబు వంటి నాయకుడి వద్ద పనిచేయడం మహ ద్భాగ్యమన్నారు. పేద, ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనం కల్పించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి తనకు ఈ బాధ్యత అప్పగించారని చెప్పారు. రాష్ట్రంలో ఆధ్యాత్మికతను మరింత పెంపొందించాలి అన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని అనేక ఆధ్యాత్మిక కార్య క్రమాల్లో కామన్ వెల్త్ ఫండ్ కీలకమైనదని తెలిపారు. దేవాలయాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆలయాల పునర్నిర్మాణానికి వినియోగి స్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా పుణ్యక్షేత్రాల్లో సుమారు 700 ఆలయాల పునర్ని ర్మాణానికి కోట్లాది రూపాయ ల నిధులు కేటాయించి టెండర్లు పిలిచామని వెల్లడించారు. దేవాలయా ల్లో ధూప, దీప, నైవేద్యాల కోసం గతంలో ఇస్తున్న రూ.2 వేల మొత్తాన్ని చంద్రబాబు ప్రభుత్వం రూ.10 వేలకు పెంచిందన్నారు. ఏజెన్సీ, గిరిజన, అటవీ ప్రాంతాల్లో కూడా ఆలయాల నిర్మాణా నికి ప్రాధాన్యం ఇస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

### 'నిజం గెలిచింది' కార్యక్రమం

'నిజం గెలిచింది' కార్య క్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తు న్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. మూడు సంవత్స రాల క్రితం నంద్యాల పర్యటనలో చంద్రబాబు ని దౌర్జన్యంగా నిర్బంధించి అరెస్టు చేశారని, అనంతరం 53 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉంచారని ఆరోపించారు. చంద్రబాబే శంకుస్థాపన చేసిన రాజమండ్రి సెంట్రల్ జైలులో ఆయనను ఉంచి అప్పటి ప్రభుత్వం పైశాచిక ఆనందాన్ని పొందిందని విమర్శించారు. బ్రిటీష్ వారు కూడా ఇంత నీచంగా, క్రూరంగా ప్రవర్తించలేదని మంత్రి వ్యాఖ్యానించారు. ఆ క్రూరత్వాన్ని ఎదురించి నిజాయితీగా నిలబడి, ప్రజల మద్దతుతో చంద్ర బాబు నాలుగోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారని తెలిపారు. చంద్రబాబు నిర్దోషి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడు తున్న చంద్రబాబుకు సంఘీభావంగా 'నిజం గెలిచింది' కార్యక్రమంలో భాగంగా 53 దీపాలను ప్రతి ఇల్లు, కార్యాలయంలో వెలిగించి కూటమి నేతలు నిలబడాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు పునర్నిర్మాణానికి ప్రజలు సహకరించాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కోరారు.

# గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో పల్లె నిద్ర కార్యక్రమం




మైలవరం సెప్టెంబర్ 09 మనం న్యూస్ : స్థానిక మండలం చంద్రాల గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమం లో ఎన్టీఆర్ జిల్లా రూరల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఐపీఎస్, డివిజన్ ఏసీపీ పి. రామచంద్రరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. కిషోర్ బాబు, ఎస్ఐ కె. సుధాకర్ పాల్గొన్నారు. చంద్రాల గ్రామ పెద్ద లీలా ప్రసాద్ తో పాటు ఇతర గ్రామ పెద్దలు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పోలీసు అధికారులు గ్రామస్థులతో మమేకమై వారి సమస్య లను తెలుసుకుని, గ్రామం లో శాంతిభద్రతలు, ప్రజా భద్రతకు సంబంధించి న అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అవగాహన ఆన్లైన్ మోసాలు, ఓటీపీ మోసాలు, ఫేక్ లింకులు, ఫేక్ ఇన్వెస్ట్మెంట్ ఆఫర్లు, బ్యాంకింగ్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ, ఏటీఎం పిన్, పాస్వర్డ్, బ్యాంక్ ఖాతా వివరాలు ఇతరులకు తెలియజేయ వద్దని తెలిపారు. అను మానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, మెసేజ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్య లకు ఎవ్వరూ పాల్పడ వద్దని పోలీసు అధికారులు సూచించారు. పుకార్లు, అసత్య ప్రచారాలు మరియు రెచ్చగొట్టే సందేశాలను నమ్మవద్దని, ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవిస్తూ ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు.

### రోడ్డు భద్రతపై అవగాహన

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం మరియు నిర్లక్ష్యపు డ్రైవింగ్కు దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని అవగాహన కల్పించారు.

### మహిళలు మరియు బాలికల భద్రత

మహిళలు మరియు బాలికల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అధికారులు తెలిపారు. మహిళలపై వేధింపులు, ఈవ్టీజింగ్, స్టాకింగ్, గృహ హింస తదితర ఘటనలు చోటుచేసుకున్నప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచిం చారు. మహిళలు, బాలికల పట్ల ప్రతి ఒక్కరూ గౌరవంగా వ్యవహరించాలని కోరారు.

### ప్రజలకు పోలీసులకు మధ్య సత్సంబంధాలే లక్ష్యం

ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ పల్లె నిద్ర కార్యక్రమం ద్వారా ప్రజలకు పోలీసులకు మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడం, గ్రామస్థుల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరిం చాలని, గ్రామంలో ఏదైనా అనుమానాస్పద కార్య కలాపాలు లేదా నేరాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని గ్రామ స్థులకు సూచించారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లు..



- తాడేపల్లి లో 'నిజం గెలిచింది' కార్యక్రమం
- 40 ఏళ్ల టీడీపీని దెబ్బతీయాలన్న కుట్ర విఫలం..
- చంద్రబాబు విషయంలో న్యాయమే గెలిచింది
- 53 కొవ్వొత్తులు వెలిగించి

**సంఘీభావం తెలిపిన తాడేపల్లి పట్టణ టీడీపీ శ్రేణులు**

**తాడేపల్లి, సెప్టెంబర్ 9, మనం న్యూస్:** 2023 సెప్టెంబర్ 09న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ఘటనకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా నిజం గెలిచింది కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి పట్టణ టీడీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు సంఘీభావ కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రబాబు నాయుడు అరెస్టు సందర్భంగా జరిగిన ఘటనలను గుర్తుచేసుకుంటూ 53 కొవ్వొత్తులు వెలిగించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భం గా తాడేపల్లి పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ, 40 ఏళ్ల చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీని చంద్రబాబు నాయుడు అరెస్టుతో దెబ్బతీయాలని కుట్ర చేశారని ఆరోపిం చారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అర్ధరాత్రి చంద్రబాబు నాయుడు ని అరెస్ట్ చేశారని అన్నారు. చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసులన్నిం టినీ న్యాయస్థానాలు కొట్టివేశాయని, చివరికి నిజమే గెలిచింది అని అన్నారు. నాడు చంద్ర బాబు నాయుడు కి మద్దతుగా తెలుగు ప్రజలంతా పెద్ద ఎత్తున బయటకు వచ్చి పోరాడారని గుర్తుచేశారు.చంద్రబాబు నాయుడు అరెస్టు సమయంలో టీడీపీ శ్రేణులు, తెలుగు ప్రజలు చూపిన ఐక్యత, పోరాట స్ఫూర్తి చరిత్రలో నిలిచిపో తుందని వల్లభనేని వెంకటరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తాడేపల్లి పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించిన టీడీపి శ్రేణులు



**మైలవరం సెప్టెంబర్ 09 మనం న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని సెప్టెంబర్ 9వ తారీకున అక్రమ అరెస్ట్ చేసి నేటికీ 3 సంవత్సరములు గడిచిన సందర్భంగా నిజం గెలిచింది కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కక్షపూరిత రాజకీయాలు, విధ్వంసపు పాలన చేస్తూ అక్రమ అరెస్టు చేసినా, చివరికి నిజం గెలిచిందన్నారు. ఈ కార్య క్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు,తెలుగు యువత పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్‌లో వైద్య శిబిరం



- 100 మందికి వైద్య పరీక్షలు, ఉచితంగా మందులు

**హనుమాన్జంక్షన్,: సెప్టెంబర్ 09 ( మనం న్యూస్ ):** హనుమాన్జంక్షన్ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వందమందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు .ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన ఈ శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు.. ఆర్యవైశ్య సేవా ట్రస్ట్ ప్రతినిధులు వెత్సా వెంకటేశ్వరరావు, గార్లపాటి రామకృష్ణ, నారికమిల్లి ప్రసాద్ ఇతర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయండి

- డిప్యూటీ ఎంపీడీవో బొమ్మసాని వెంకట సుబ్బారావు
- సచివాలయాలను ఆకస్మికంగా సందర్శన
- పింఛన్ల దరఖాస్తుల నమోదు ప్రక్రియపై నిశిత పరిశీలన.
- అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలి: సిబ్బందికి కఠిన ఆదేశాలు ఖి



**పామర్రు, సెప్టెంబర్ 9 (మనం న్యూస్ ):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల నూతన దరఖాస్తుల స్వీకరణ మరియు ఆన్లైన్ నమోదు ప్రక్రియను పామర్రు మండల డిప్యూటీ ఎంపీడీవో బొమ్మసాని వెంకట సుబ్బారావు బుధవారం మండల పరిధిలోని పలు గ్రామ సచివాలయాలను సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయాల్లో దరఖాస్తుల కంప్యూటరైజేషన్ విధానాన్ని, సిబ్బంది హాజరును, రికార్డులను వారు నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నూతన పింఛన్ల కోసం అర్హులైన లబ్ధిదారుల నుండి వచ్చిన దరఖాస్తుల వివరాలను సిబ్బందిని అడిగితెలుసుకున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఒక్క పేదవాడికి ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందేలా సచివాలయ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని డిప్యూటీ ఎంపీడీవో బొమ్మసాని వెంకట సుబ్బారావు ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో సచివాలయ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చీకటి అధ్యాయంగా చరిత్రలో నిలిచిన చంద్రబాబు నాయుడు అరెస్ట్

- దయాల రాజేశ్వరరావు

**హనుమాన్ జంక్షన్: సెప్టెంబర్ 09 ( మనం న్యూస్ ):** మూడు సంవత్సరాల క్రితం సెప్టెంబర్ 9న అప్పటి మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేసిన ఘటన ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయిందని రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు అన్నారు. నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నేటితో మూడు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా బాపులపాడు మండలం పెరికిడు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యం లో బుధవారం నిజం గెలిచింది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దయాల రాజేశ్వరరావు, మాట్లాడుతూ, ప్రజల కోసం పర్యటిస్తున్న చంద్రబాబు నాయుడి ని అర్ధరాత్రి సమయంలో అక్రమంగా అరెస్టు చేసి 53 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉంచారని ఆవేదన వ్యక్తంచేశారు.రాజకీయ కక్షతోనే ఆయనపై కేసులు పెట్టి, అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ తెలుగు రైతు అధ్యకుడు చింతల వెంకట శివ అప్పారావు,మాజీ జడ్పీటీసీ సభ్యుడు వేగిరెడ్డి పాపారావు,పెరికీడు గ్రామ పార్టీ అధ్యకుడు కొత్తూరు ఆంజనేయులు ,రెడ్డి మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.



# వరిలో కలుపు నివారణపై రైతులు అవగాహన పెంచుకోవాలి



- జేడీఏ జ్యోతి రమణి

**పామర్రుసెప్టెంబర్ 09( మనం న్యూస్ ):** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలో కొండిపర్రు,,రిమ్మనపూడి గ్రామాలలో నిర్వహించిన 'పొలం పిలుస్తుంది' కార్యక్రమంలో కృష్ణా జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కె .జ్యోతి రమణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని వరి సాగు క్షేత్రాలను ఆమె స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ప్రస్తుతం వరి పంట ఎదుగుదల దశలో ఉందని, ఈ సమయంలో కలుపు మొక్కల వల్ల ఆశించిన దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని రైతులను హెచ్చరించారు. పంటకు వేసే ఎరువులు కలుపు మొక్కలు గ్రహించకుండా ఉండాలంటే సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.సకాలంలో నివారణ: వరి నాట్లు వేసిన లేదా విత్తిన 20 నుండి 25 రోజుల లోపు కలుపు నివారణ మందులను సరైన మోతాదులో పిచికారీ చేయాలి.కలుపు నివారణ మందుల వాడకంలో వెడల్పాటి ఆకు కలుపు, గడ్డి జాతి కలుపు మొక్కల నివారణకు సిఫార్సు చేసిన రసాయన కలుపు నాశకాలను మాత్రమే వాడాలని, నిపుణుల సలహా మేరకు ఎకరాకు సరిపడా మోతాదును మాత్రమే పిచికారీ చేయాలని తెలిపారు. నీటి యాజమాన్యం: కలుపు మందులు పిచికారీ చేసే సమయంలో పొలంలో పలచగా నీరు ఉండాలని, మందు చల్లిన రెండు మూడు రోజుల వరకు నీరు పెట్టడం లేదా తీసివేయడం వంటివి చేయకూడదని వివరించారు.సాధ్యమైనంత వరకు కోనోవీడర్ వంటి ఆధునిక /ంత్రాల ద్వారా కలుపును భూమిలోనే తొలగించడం వల్ల భూమికి గాలి ఆడి, వేరు వ్యవస్థ బలంగా తయారవుతుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పామర్రు వ్యవసాయ సహాయ సంచాలకులు స్వర్ణలత మండల వ్యవసాయ అధికారిణి వి శివ నాగరాణి సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లు శేఖర్ స్థానిక రైతన్నలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హోటళ్లపై ముమ్మర తనిఖీలు



- పరిశుభ్రత ప్రమాణాలు పాటించని హోటళ్లపై జరిమానాలు
- నోటీసులు జారీ

**విజయవాడ,సెప్టెంబర్,09,(మనం న్యూస్):** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లలో పరిశుభ్రత, ఆహార భద్రతా ప్రమాణాల అమలుపై ప్రజారోగ్య విభాగం అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కేటీ రోడ్డు, బీఆర్పీ రోడ్డు,ప్రాంతాల్లో గల పలు హోటళ్లను, మరియు గవర్నర్పేటలో గల హోటల్ శ్రీనివాస్, చింతల వారి భోజనం, అయితే బిర్యానీ లలో అధికారులు తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా మినర్వా హోటల్, వెజిట్రీట్ హోటల్, మదీనా హోటల్ తదితర హోటళ్లను పరిశీలించగా, కిచెన్ గదుల్లో టైల్స్ లేకపోవడం, గోడలు మరియు ఇతర ప్రదేశాల్లో బూజు ఏర్పడటం, అపరిశుభ్రమైన వాతావరణం నెలకొని ఉండటం వంటి లోపాలను అధికారులు గుర్తించారు. అదేవిధంగా నాణ్యమైన తాగునీటిని వినియోగించకపోవడం, మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, పరిశుభ్రత ప్రమాణాలను పాటించకుండా అపరిశుభ్రమైన వాతావరణంలో ఆహార తయారీ మరియు వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం వంటి ఉల్లంఘనలను గుర్తించారు. పరిశుభ్రత నిబంధనలు పాటించని హోటల్ యాజమాన్యాలపై అధికారులు చర్యలు చేపట్టారు. హోటల్ శ్రీనివాసకు రూ.2,000, చింతల వారి భోజనంకు రూ.2,000, ఐతే బిర్యానీకి రూ.2,000 చొప్పున జరిమానాలు విధించారు. దీంతో మొత్తం రూ.6,000 జరిమానాలు వసూలు చేశారు. జాతర్ మండి హోటల్ను తనిఖీ చేయగా నిబంధనలు సక్రమంగా పాటిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. తనిఖీల్లో లోపాలు గుర్తించిన మరో రెండు హోటళ్ల యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న హోటల్ యాజమాన్యాలు నిర్ణీత గడువులోగా గుర్తించిన లోపాలను పూర్తిస్థాయిలో సరిదిద్దుకొని, పరిశుభ్రత, ప్రజారోగ్యం మరియు ఆహార భద్రతకు సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు ఆదేశించారు. నిర్ణీత గడువులోగా లోపాలను సరిచేయని హోటల్ యాజమాన్యాలపై చట్టప్రకారం తదుపరి చర్యలు చేపట్టడంతో పాటు, అవసరమైతే ట్రేడ్ లైసెన్సులను రద్దు చేసే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించేలా హోటళ్లు, రెస్టారెంట్ల యాజమాన్యాలు పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని నగరపాలక సంస్థ అధికారులు సూచించారు. ఈ తనిఖీలలో శానిటరీ సూపర్వైజర్లు డి. సోమరాజు, సలీం అహ్మద్, శానిటరీ ఇన్స్పెక్టర్లు కోట గోపయ్య, వార్డ్ సెక్రటరీ రాహుల్తో పాటు ప్రజారోగ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.



# స్కిల్ మంథన్ వేదికపై మన రైజ్..!



- గ్రామీణ మహిళా సాధికారతలో వినూత్న చొరవకు గుర్తింపు
- జాతీయస్థాయి గౌరవం సమష్టి కృషికి దక్కిన ఫలితం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**(విజయవాడ,మనం బ్యూరో):** గ్రామీణ మహిళలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పిస్తూ, వారిని నైపుణ్యవంతులుగా తీర్చిదిద్ది స్వయం ఉపాధి, పారిశ్రామిక రంగాల వైపు ప్రోత్సహించేందుకు జిల్లాలో అమలుచేస్తున్న రూరల్ ఇంక్యుబేషన్, స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రెన్యూర్షిప్ (రైజ్) కార్యక్రమానికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఈ గుర్తింపు జిల్లా యంత్రాంగం, స్వయం సహాయక సంఘాల మహిళలు, భాగస్వామ్య సంస్థల సమష్టి కృషికి దక్కిన ఫలితమని పేర్కొన్నారు. విజయవాడలోని జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం అధికారులతో కలిసి కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్కిల్ మంథన్ వెబినార్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. మహిళలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పించడం, నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, మహిళలను స్వయం ఉపాధి, పారిశ్రామిక రంగాల వైపు ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ వెబినార్ను నిర్వహించారు. నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, వ్యవస్థాపకత రంగాల్లో జిల్లాల స్థాయిలో అమలవుతున్న వినూత్న కార్యక్రమాలు, ఉత్తమ విధానాలను జాతీయ స్థాయిలో పరస్పరం పంచుకునేందుకు 'స్కిల్ మంథన్'ను వేదికగా రూపొందించారు. ఈ వెబినార్ను మహిళలకు స్థిరమైన జీవనోపాధి నిర్మాణం అనే అంశంపై నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో మహిళల జీవనోపాధి, నైపుణ్యాభివృద్ధి కోసం అమలుచేస్తున్న వినూత్న కార్యక్రమాలను ప్రదర్శించారు. అందులో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన రైజ్ కార్యక్రమాన్ని కూడా ప్రముఖంగా ప్రస్తావించారు. వెబినార్ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ఉప ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త ఆలోచనకు అనుగుణంగా మహిళలను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్ది, వారి సామర్థ్యాలను ఆదాయ వనరులుగా మలచే దిశగా గుంటుపల్లిలోని రైజ్ కేంద్రం పనిచేస్తోందన్నారు. నీతి ఆయోగ్, సెర్ప్ తదితర శాఖల సహకారంతో విజయవంతంగా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రైజ్ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేస్తూ, ఎన్టీఆర్ జిల్లాను మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఏఎన్వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత



- నీటి సంరక్షణ, స్వచ్ఛత, హరిత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిపెట్టండి
- రైతులకు ఎరువుల కొరత లేకుండా పటిష్ట పర్యవేక్షణ
- ప్రజా భద్రతపై రాజీ లేదు.. విస్తృతంగా భద్రతా తనిఖీలు నిర్వహించాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టమైన ఆదేశాలు

**విజయవాడ,సెప్టెంబర్, 09, (మనం ప్రతినిధి):** ముఖ్యమంత్రి కార్యాలయం, పీజీఆర్ఎస్.. ఇలా వివిధ మార్గాల ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి, అవసరమైన విచారణ చేపట్టి తప్పనిసరిగా నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరం నుంచి కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ.. జిల్లా స్థాయి అధికారులతో నేరుగా, డివిజన్, మండల స్థాయి అధికారులతో వర్చువల్ గా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జలధార-జలహారతి 2.0 కింద పనులకు అవసరమైన అనుమతులను వేగంగా పొందడంతో పాటు పనులను పటిష్టంగా పర్యవేక్షించాలని సూచించారు. నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని భూగర్భ జలాల పరిస్థితిని పర్యవేక్షించాలని, వాన నీటి సంరక్షణ, రీఛార్జ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. 'స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది స్వయంగా పాల్గొని పరిశుభ్రత, ప్లాంటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. నెట్ జీరోలో భాగంగా ఎంపిక చేసిన పాఠశాలలు, ప్రభుత్వ సంస్థల్లో సోలార్ ప్యానెళ్లు, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, ప్లాంటేషన్ పనులను వేగవంతం చేసి, వేప, టేకు వంటి నాణ్యమైన మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. వ్యవసాయ సీజన్లో సెకండ్ డోస్ ప్రారంభమైనందున ఆర్డీవోలు, సంబంధిత అధికారులు ఎరువుల దుకాణాలు, సహకార సంఘాల్లోని స్టాక్ను ప్రతి వారం తనిఖీ చేయాలని, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా చూడాలని ఆదేశించారు. ఎరువుల దుకాణాల వద్ద ధరలు, ఫిర్యాదుల కోసం కలెక్టర్ కార్యాలయ కాల్ సెంటర్ వివరాలతో ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజా భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ పెట్రోల్ బంకులు, బహుళ అంతస్తుల భవనాలు, థియేటర్లు, కెమికల్ పరిశ్రమలు, షాపింగ్ ఏరియాలు తదితరాల్లో భద్రతా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. 'వన్ ఫ్యామిలీ-వన్ ఆంత్రప్రెన్యూర్' సర్వే డేటాను మండలాలు, పట్టణ ప్రాంతాల్లో వేగంగా అప్డేట్ చేయాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.సమావేశం అనంతరం కలెక్టర్ లక్ష్మీశ.. కాలుష్య నియంత్రణ మండలి, ఇతర సమన్వయ శాఖల అధికారులతో కలిసి మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం పోస్టర్లను ఆవిష్కరించారు..✓ సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## సామినేని ఉదయభాను సమక్షంలో విజయవాడ సెంట్రల్ నుంచి వైసీపీ సీనియర్ నాయకుల జనసేనలో చేరిక



**విజయవాడ:** సెప్టెంబర్ 8 మనం న్యూస్ః విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు పందిరి శ్రీనివాస్ (వాసు) , ఆత్మకూరి సుబ్బారావు (సురేష్) లో ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను సమక్షంలోజనసేన పార్టీలో చేరారు. విజయవాడ ఆర్టీసీ వర్క్షాప్ రోడ్డులోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పందిరి శ్రీనివాస్ , ఆత్మకూరి సుబ్బారావు మాట్లాడుతూ, జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై తమ ఆధ్వర్యంలో త్వరలోనే 500 మందికి పైగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు జనసేనలో చేరనున్నారని తెలిపారు. సామినేని ఉదయభాను మాట్లాడుతూ విజయవాడ సెంట్రల్తో పాటు జిల్లావ్యాప్తంగా జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తున్నామని, కూటమి ధర్మాన్ని పాటిస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆడిటర్ పెనుగొండ సుబ్బారాయుడు మరియు పార్టీ రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



# బయోమెడికల్ వ్యర్థాలను సాధారణ వ్యర్థాలతో కలపరాదు



**▶▶ 90 ఆసుపత్రులు, క్లినిక్లకు నోటీసులు జారీ**

**▶▶ వియంసి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నిర్మల గ్లోరీ**

**విజయవాడ,సెప్టెంబర్,09,(మనం న్యూస్):** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నిర్మల గ్లోరీ బుధవారం సాయంత్రం నక్కల రోడ్, సూర్యారావుపేట, గవర్నర్పేట తదితర ప్రాంతాల్లో పర్యటించి ఆసుపత్రులు, క్లినిక్లలో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నిర్మల గ్లోరీ మాట్లాడుతూ, నగరంలోని అన్ని ఆసుపత్రులు, క్లినిక్లలో బయోమెడికల్ వ్యర్థాలను సాధారణ వ్యర్థాలతో కలపకుండా నిబంధనల ప్రకారం ప్రత్యేకంగా నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే సుమారు 90 ఆసుపత్రులు, క్లినిక్లకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు .నగరంలోని పెద్ద ఆసుపత్రులు ఇప్పటికే బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు సంబంధిత ఏజెన్సీలతో ఒప్పందాలు చేసుకుని వ్యర్థాలను నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నాయని తెలిపారు. అదే విధంగా చిన్న ఆసుపత్రులు, క్లినిక్లను కూడా క్షేత్రస్థాయిలో గుర్తించి, వారికి బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. బయోమెడికల్ వ్యర్థాలను సాధారణ వ్యర్థాలతో కలిపి నగరపాలక సంస్థకు అందించరాదని, అలా చేసినట్లు గుర్తిస్తే నిబంధనల మేరకు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని డాక్టర్ నిర్మల గ్లోరీ స్పష్టం చేశారు. ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఆసుపత్రి, క్లినిక్ బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, ప్రజారోగ్య విభాగం సిబ్బంది, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# తాగు నీటి చెరువులు నింపాలి



**గుంటూరు, సెప్టెంబర్ 9 : (మనం న్యూస్ ప్రతినిధి)** ఎల్ నినో ప్రభావం దృష్ట్యా తాగునీటి సరఫరాకు సమస్యలు తలెత్తకుండా తాగు నీటి చెరువులు నింపాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ స్పష్టం చేశారు.తాగు నీటి చెరువుల నిలువలపై సంబంధిత అధికారులతోకలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బుధవారం సమీక్షించారు. నాలుగు రోజులలో తాగు నీటి చెరువులు నింపాలన్నారు. వర్షాధారిత చెరువులు నింపడానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఒగేరువాగు నింపడం ద్వారా దాని పరిధిలో ఉన్న గ్రామాలకు తాగు నీటిని అందించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 75 శాతం కంటే ఎక్కువ నీరు నింపాల్సిన 50 చెరువులపై దృష్టి సారించాలని స్పష్టం చేశారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు (ఎన్.ఎస్.పి) నుండి వస్తున్న నీరు ఎవరు ఎక్కడా దారి మళ్ళించే చర్యలు చేపట్టకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ పది రోజుల్లో లక్ష్యం మేరకు చెరువులలో నీరు నింపుట జరుగుతుందన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు (ఎన్.ఎస్.పి) నుంచి గుంటూరు చానల్ కు నీరు విడుదల చేయడం ద్వారా దాని కిందన గల చెరువులు నింపుటకు అవకాశం ఉందని జలవనరుల శాఖ ఇంజనీర్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు,జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, జలవనరుల శాఖ ఇంజనీర్లు, గ్రామీణ నీటి సరఫరా భాగం ఇంజనీర్లు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ అక్రమం ప్రజలు అప్పుడే తిరస్కరించారు

**▶▶ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు**



**గుంటూరు సెప్టెంబర్ : 9 (మనం న్యూస్ ప్రతినిధి )** మూడేళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ని అన్యాయంగా అరెస్ట్ చేసి 53 రోజులు జైలులో ఉంచారని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు.నేడు ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఎంపీ. లేని కేసును ఉన్నట్లు సృష్టించి ఆనాడు ముఖ్యమంత్రి గారిని అరెస్ట్ చేసి అక్రమంగా జైల్లో ఉంచారన్నారు.ఆ సమయంలో తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు ఈ అరెస్టును తీవ్రంగా వ్యతిరేకించారని తెలిపారు.2024 ఎన్నికల్లో ప్రజలు కులం,మతం, ప్రాంతాలకు అతీతంగా ఆలోచించి.జరిగినది న్యాయమా. అన్యాయమా. రాష్ట్రానికి ఎవరు అభివృద్ధి, సంక్షేమం అందించగలరనే అంశాలను పరిగణనలోకి తీసుకుని కూటమికి అద్భుతమైన విజయాన్ని అందించారని పేర్కొన్నారు. రాబోయే 2029 ఎన్నికల్లోనూ ఇదే తరహా ప్రజా తీర్పు పునరావృతమవుతుందని ఎంపీ గారు ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరం ప్రాజెక్టు, మరావతికి చట్టబద్ధత, రాష్ట్రానికి గూగుల్,ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ వంటి కీలక పెట్టుబడులు, ప్రాజెక్టులను సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదే సమయంలో సంక్షేమానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రూ.4 వేల పెన్షన్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలను అమలు చేస్తూ దాదాపు 90 శాతం మేర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించాలంటే రాష్ట్రానికి సుస్థిరమైన ప్రభుత్వం అవసరమని ఎంపీ అన్నారు.ఇతర రాష్ట్రాల్లో పదేళ్ల పాటు ఒకే ప్రభుత్వం కొనసాగినప్పుడు దీర్ఘకాలిక అభివృద్ధి సాధ్యమైనట్లే. ఆంధ్రప్రదేశ్లోనూ సుస్థిర పాలనతో మరింత అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేసే నాయకత్వానికి ప్రజలు అండగా నిలవాలని, అభివృద్ధి-సంక్షేమాన్ని కొనసాగించేందుకు కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని ఎంపీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జి.ఎం.సి కమిషనర్‌ను అభినందించిన కలెక్టర్



**గుంటూరు, సెప్టెంబర్ 9 : (మనం న్యూస్ ప్రతినిధి)** వాయు కాలుష్య నియంత్రణలో విశేష ప్రతిభ కనబరిచి,కేంద్ర పర్యావరణ శాఖ నిర్వహించిన 'స్వచ్ఛ వాయు సర్వేక్షణ్'2026లో గుంటూరు నగరం ప్రతిష్ఠాత్మక జాతీయ పురస్కారాన్ని దక్కించుకున్న సంగతి తెలిసిందే.ఈ అవార్డును అందుకున్న గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ ను బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ అభినందించారు.దేశ వ్యాప్తంగా 130 నగరాల మధ్య జరిగిన పోటీలో గుంటూరు నగరం పట్టణాల కేటగిరిలో ద్వితీయ స్థానంలోనిలవడం గర్వకారణం అన్నారు.రాష్ట్ర స్థాయి కేటగిరీ 2 లో జిఎంసి తొలి స్థానంలో నిలిచింది. పర్యావరణ పరిరక్షణలో కృషి చేస్తూ మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాక్షించారు. గ్రీన్ గుంటూరు, నవ గుంటూరును సాధించి ప్రజల మనసులో నిలవాలని అన్నారు.

# నిజం గెలిచింది.. చంద్రబాబు అక్రమ అరెస్టును చరిత్ర ఎప్పటికీ మర్చిపోదు

**▶▶ ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



**గుంటూరు పశ్చిమ సెప్టెంబర్ : 9 (మనం న్యూస్ ప్రతినిధి ):** డోర్ టు డోర్ కార్యక్రమం పూర్తి చేసిన కార్యకర్తలకు వెలిగొండ టూర్.పర్యావరణ హిత వినాయక చవితికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపు.చంద్రబాబు అక్రమ అరెస్టును చరిత్ర ఎప్పటికీ మర్చిపోదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో సాయంత్రం ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త నిజం గెలిచింది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముందు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం దీపాలు వెలిగించి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత,నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా,తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేసిన నారా చంద్రబాబు నాయుడిని రాజకీయ కక్షతో అక్రమంగా అరెస్టు చేయడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక చీకటి అధ్యాయమన్నారు. ప్రజల సంక్షేమం,ఆధునిక ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం నిరంతరం శ్రమించిన నాయకుడిని తప్పుడు ఆరోపణలతో జైలుకు పంపించి పైశాచిక ఆనందం పొందారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు నాయుడిని లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నారని,కానీ చివరికి నిజం గెలిచిందని ప్రజలు గుర్తించారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు రైతు నుంచి ఐటీ రంగం వరకు,ఏఐ నుంచి క్వాంటం వ్యాలీ వరకు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దూరదృష్టి కలిగిన నాయకుడని కొనియాడారు. వైఎస్సార్సీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధి లేక,సంక్షేమం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, విద్వేష రాజకీయాలు, ప్రతీకార చర్యలే ఆ పార్టీ పాలనకు గుర్తుగా మిగిలిపోయాయని విమర్శించారు.గణేష్ ఉత్సవాలను సాంప్రదాయబద్ధంగా,బాధ్యతాయుతంగా నిర్వహించాలని యువతకు పిలుపునిచ్చారు.డీజేలు, అధిక శబ్ద కాలుష్యం,రోడ్లపై చెత్తాచెదారం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.విద్యార్థుల చదువులకు,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలని కోరారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.భక్తి, ఆనందంతో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తుంచుకుని వినాయక చవితిని జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# తాగు నీటి చెరువులు నింపాలి



**గుంటూరు, సెప్టెంబర్ 9 : (మనం న్యూస్ ప్రతినిధి)** ఎల్ నినో ప్రభావం దృష్ట్యా తాగునీటి సరఫరాకు సమస్యలు తలెత్తకుండా తాగు నీటి చెరువులు నింపాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ స్పష్టం చేశారు.తాగు నీటి చెరువుల నిలువలపై సంబంధిత అధికారులతోకలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బుధవారం సమీక్షించారు. నాలుగు రోజులలో తాగు నీటి చెరువులు నింపాలన్నారు. వర్షాధారిత చెరువులు నింపడానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.ఒగేరువాగు నింపడం ద్వారా దాని పరిధిలో ఉన్న గ్రామాలకు తాగు నీటిని అందించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 75 శాతం కంటే ఎక్కువ నీరు నింపాల్సిన 50 చెరువులపై దృష్టి సారించాలని స్పష్టం చేశారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు (ఎన్.ఎస్.పి) నుండి వస్తున్న నీరు ఎవరు ఎక్కడా దారి మళ్ళించే చర్యలు చేపట్టకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ పది రోజుల్లో లక్ష్యం మేరకు చెరువులలో నీరు నింపుట జరుగుతుందన్నారు.నాగార్జున సాగర్ ప్రాజెక్టు (ఎన్.ఎస్.పి) నుంచి గుంటూరు చానల్ కు నీరు విడుదల చేయడం ద్వారా దాని కిందన గల చెరువులు నింపుటకు అవకాశం ఉందని జలవనరుల శాఖ ఇంజనీర్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు,జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, జలవనరుల శాఖ ఇంజనీర్లు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీర్లు పాల్గొన్నారు.

## 'జిల్లా విస్తృత స్థాయి సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ మంత్రులు ఎమ్మెల్యేలు'



గుంటూరు నగరంలో గల, అ1 కన్వెన్షన్ హాల్ నందు, జిల్లా పార్టీ అధ్యక్షులు ' అంబటి రాంబాబు' ఆధ్వర్యంలో జరిగిన 'వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా విస్తృత స్థాయి సమావేశం'ఈ కార్యక్రమంలో పాల్గొన్న, ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త 'బలసాని కిరణ్ కుమార్.ఈ సందర్భంగా బలసాని మాట్లాడుతూ,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని,గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు మరియు పార్టీ తరపున నియోజకవర్గంలో 6,659 వివిధ హోదాల్లో పదవులు పొందిన వారికి,పార్టీ గుర్తింపు కార్డులను త్వరలో నియోజకవర్గ స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికీ అందిస్తామని అన్నారు.2029 లో జరిగే ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాలో భారీ మెజారిటీ సాధించి,జగన్ మోహన్ రెడ్డి, కచ్చితంగా ముఖ్యమంత్రిగా గెలవడం ఖాయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో,మాజీ ఎంపీ, విజయవాడ పార్లమెంట్ పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, మరియు గుంటూరు పార్లమెంట్ పరిధిలో గల అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు మరియు మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు,నియోజకవర్గ పరిశీలకులు మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో జనరల్ నాలెడ్జ్ పోటీలో నేషనల్ రికార్డు సాధించిన చిన్నారికి అభినందనలు

**గుంటూరు సెప్టెంబర్ : 9 (మనం న్యూస్ ప్రతినిధి)** జాతీయస్థాయిలో నిర్వహించిన జనరల్ నాలెడ్జ్ పోటీలో ప్రతిభ కనబరిచి నేషనల్ రికార్డు హోల్డర్గా నిలిచిన స్పెషల్ బ్రాంచ్ ఉమెన్ కానిస్టేబుల్ ఎస్.కె. షేక్ సాజీర పర్వీన్, కుమార్తె, రెండో తరగతి చదువుతున్న చిన్నారి షేక్ తాప్సీర్ను జిల్లా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ అలహరి శ్రీనివాస్ అభినందించారు. జాతీయస్థాయిలో జూమ్ ద్వారా ఆన్లైన్లో నిర్వహించిన జనరల్ నాలెడ్జ్ పోటీలో చిన్నారి షేక్.తాప్సీర్, అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నేషనల్ రికార్డు సాధించడం అభినందనీయమని డీఎస్పీ అలహరి శ్రీనివాస్ పేర్కొన్నారు.చిన్న వయస్సులోనే సాధించిన ఈ ఘనత పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,భవిష్యత్తులో కూడా విద్య, విజ్ఞానం



మరియు ఇతర రంగాల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చిన్నారి షేక్ తాప్సీర్ను,ఆమె తల్లి స్పెషల్ బ్రాంచ్ ఉమెన్ కానిస్టేబుల్ షేక్. సాజీర పర్వీన్, ని జిల్లా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ అలహరి శ్రీనివాస్ అభినందించారు.

## ఈ నెల 11న ఏకకాలంలో 25 వేల మంది విద్యార్థులతో రికార్డ్ స్థాయిలో గ్రీన్ గణేష్ మట్టి విగ్రహాల తయారీ కార్యక్రమం



**గుంటూరు నగర పాలక సంస్థ సెప్టెంబర్ : 9 (మనం న్యూస్ ప్రతినిధి )**గుంటూరు నగరపాలక సంస్థ ఈ నెల 11న ఏకకాలంలో 25 వేల మంది విద్యార్థులతో రికార్డ్ స్థాయిలో గ్రీన్ గణేష్ మట్టి విగ్రహాల తయారీ కార్యక్రమం విద్యార్థుల్లో పోటీ కాదని, పర్యావరణంపై అవగాహన కల్గిస్తూ,నవ గుంటూరు నిర్మాణంలో భాగస్వామ్యం చేయడమేనని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో నగరంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, విద్యా శాఖ, జిఎంసి అధికారులతో 'గ్రీన్ గణేష్' మట్టి వినాయక ప్రతిమల తయారీ (వరల్ బుక్ ఆఫ్ రికార్డ్) కార్యక్రమం నిర్వహణపై ప్రత్యేక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాల వలన భూమి,నీరు,గాలి కలుషితమై ప్రజారోగ్యానికి తీవ్ర విఘాతం ఏర్పడుతుందన్నారు.పండగలు పర్యావరణ హితంగా జరిగి భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన,ఆరోగ్యకరమైన వాతావరణంని అందించే కృషిలో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ ఏకకాలంలో విద్యార్థులతో మట్టి వినాయక ప్రతిమల తయారీకి పూనుకుందన్నారు. విద్యార్థుల్లో పర్యావరణంపట్ల అవగాహన కల్గిస్తే రానున్న కాలంలో వారే పర్యావరణ పరిరక్షకులు అవుతారన్నారు. కనుక ఈ నెల 11వ తేదీన మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు నగరంలో సుమారు 60 పాఠశాలల్లో ఏకకాలంలో విద్యార్థులు స్వచ్ఛందంగా మట్టి విగ్రహాలు తయారు చేస్తారన్నారు.తొలుత కమిషనర్ గ్రీన్ గణేష్ కార్యక్రమంని సెంట్రలైజ్డ్ గా పర్యవేక్షణ చేసే నగరపాలక సంస్థ ఎన్టీఆర్ స్టేడియంను జిఎంసి ఇంజినీరింగ్,ప్రజారోగ్య,పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి పరిశీలించి,ఏర్పాట్లపై తగు ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమాల్లో అదనపు కమిషనర్ జి.సాంబశివరావు, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు,సిహెచ్.శ్రీనివాస్, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ,ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్ బాబు,ఎస్ఈ సుందర్రామిరెడ్డి,డిసిపీ సూరజ్ కుమార్,ఉపా సెల్ పిఓ సింహాచలం,ఎంఈఓలు ఖుద్దూస్,నాగేంద్రం,జ్యోతి కిరణ్,షరీఫ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్-2026లో గుంటూరు జిల్లా పోలీసుల సత్తా

▸▸ **37 పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**

**గుంటూరు సెప్టెంబర్ : 9 (మనం న్యూస్ ప్రతినిధి)** రాష్ట్ర పోలీస్ స్పోరట్స్ మీట్-2026లో గుంటూరు జిల్లా పోలీస్ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొత్తం 37 పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఈరోజు గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో పతకాలు సాధించిన క్రీడాకారులు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి తమ విజయాలను తెలియజేశారు .క్రీడాకారులను ఎస్పీ అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. బాస్కెట్బాల్ - బ్రాంజ్ మెడల్ గుంటూరు రేంజ్ పోలీస్ టీమ్ బాస్కెట్బాల్ జట్టు బ్రాంజ్ మెడల్ సాధించింది. గుంటూరు జిల్లా జట్టు సభ్యులు: - సిహెచ్. రాధాకృష్ణ - హెడ్ కానిస్టేబుల్, ఓల్ గుంటూరు పోలీస్ స్టేషన్ - ఎం.డి. సైదుల్లా - ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ - టి. నాగేశ్వరరావు - పీసీ, ఏఆర్ - రవి కుమార్ పీసీ డి ఏ ఆర్ - కె. శివరామకృష్ణ - పీసీ - జి. శ్రీనివాసరావు - పీసీ - ఎం. సుబ్బారావు - పీసీ హ్యాండ్బాల్ - బ్రాంజ్ మెడల్ గుంటూరు రేంజ్ పోలీస్ హ్యాండ్బాల్ జట్టు బ్రాంజ్ మెడల్ సాధించింది. గుంటూరు జిల్లా మెంబర్స్. బి. మంగీలాల్ - జట్టు కెప్టెన్, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ - కె. స్వామినాథ్-ఏఆర్ పీసీ - ఆర్. శంకర్-వెస్ట్ ట్రాఫిక్ - బి.ఎస్.ఆర్.కే. ప్రసాద్ - దుగ్గిరాల పోలీస్ స్టేషన్ - ఎం. రమేష్ నాయక్ తాడేపల్లి పోలీస్ స్టేషన్ జావలిన్ త్రోలో ప్రతిభ. జావలిన్ త్రో విభాగంలో గుంటూరు జిల్లా పోలీస్ క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచారు.వి.శ్రీహరి బాబు, ప్రథమ స్థానం (గోల్ మెడల్), దుగ్గిరాల పోలీస్ స్టేషన్ ఆర్. వినయ్ కుమార్ - తృతీయ స్థానం (బ్రాంజ్ మెడల్), వెస్ట్ ట్రాఫిక్ అలాగే అథ్లెటిక్స్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ లో మల్లికార్జునరావు గోల్ మెడల్ హేమర్ త్రోలో ఎమ్ లక్ష్మయ్య బ్రాంజ్ మేడల్, కబడిలో కాంతి కుమారి తదితర క్రీడా విభాగాల్లో పతకాలు సాధించిన గుంటూరు జిల్లా పోలీస్ క్రీడాకారులను కూడా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఫైరింగ్ విభాగంలో సీఐ ఏ. మల్లికార్జునరావు ప్రతిభ గుంటూరు ఎస్పీ సీఐ శ్రీ ఏ. మల్లికార్జునరావు గారు ఫైరింగ్ విభాగంలో విశేష ప్రతిభ కనబరిచి రెండు పతకాలు సాధించారు.స్టెన్ గన్ ఈవెంట్ - ద్వితీయ స్థానం (సిల్వర్ మెడల్)- క్బాన్ ఈవెంట్ - తృతీయ స్థానం (బ్రాంజ్ మెడల్)గుంటూరు జిల్లా పోలీస్



ఖాతాలో 37 పతకాలు. రాష్ట్ర పోలీస్ స్పోరట్స్ మీట్-2026లో గుంటూరు జిల్లా తరపున పాల్గొన్న క్రీడాకారులు సమష్టిగా అద్భుత ప్రతిభ కనబరిచిఃాఎ గోల్ - 6ాఏ సిల్వర్ - 8ాఐ బ్రాంజ్ - 23మొత్తం - 37 పతకాలుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,ఐపీఎస్ మాట్లాడుతూ,పోలీసు విధులను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తూ గుంటూరు జిల్లా పోలీస్కు మంచి పేరు తీసుకువస్తున్న క్రీడాకారులను అభినందించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఏకాగ్రత,జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. క్రీడాకారులు ఇదే స్ఫూర్తితో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో విజయాలు సాధించి గుంటూరు జిల్లా పోలీస్కు మరింత గుర్తింపు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు.

## పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి

▸▸ **సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో నిరసన**

**గుంటూరు సెప్టెంబరు : 9 (మనం న్యూస్ ప్రతినిధి)ః** పెరిగిన ధరల వల్ల సామాన్య ప్రజలు ఆర్థిక ఇబ్బందులపాలు.మోదీ చూపుంతా అదానీ,అంబానీల వైపే మోదీ మరోసారి అధికారంలోకి వస్తే యావత్తు భారతదేశ ప్రజల ఆస్తులు అదానీ, అంబానీల వశమే.నిరసన ప్రదర్శనలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు,ఆకాశమే హద్దుగా పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు వల్ల సామాన్య ప్రజలు ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్నారని, ఈ నేపథ్యంలో పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలంటూ సిపిఐ రాష్ట్రవ్యాప్త ఆందోళన పోరాటానికి పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా గుంటూరు సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో బుధవారం నిరసన ప్రదర్శన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం కొత్తపేటలో ఉన్న మల్లయ్యలింగం భవన్ నుండి హిమని సెంటర్ లో ఉన్న గాంధీ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన జరిగింది.ఈ నిరసన ప్రదర్శనలో పెరిగిన నిత్యావసర సరుకులను తమ మెడలో వేసుకొని నిరసన ప్రదర్శన చేపట్టారు.అనంతరం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ నిత్యవసర సరుకుల ధరలు ఊహకందని విధంగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం.ప్రధాని మోదీ చూపంతా అదానీ, అంబానీల వైపే ఉంటుందని ఆరోపించారు. భారతదేశంలోని 147 కోట్ల మంది ప్రజల కష్టార్జితాన్ని ప్రధాని మోదీ తన బంధువులకు.గుజరాతీ వ్యాపారులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. విమానయాన, నౌక, పెట్రోల్,డీజిల్ ఉత్పత్తులు ఇలా భారతదేశంలో ఏ రకమైన ప్రభుత్వ రంగ సంస్థలు విక్రయించినా అవి అదానీ, అంబానీవేనన్నారు. నరేంద్ర మోడీ మరోసారి అధికారంలోకి వస్తే యావత్ భారత దేశ ప్రజల ఆస్తులు, ప్రభుత్వ కలెక్టరేట్లు, రాష్ట్రాల సెక్రటేరియట్ లు కూడా అదానీ, అంబానీల వశమయ్యే పరిస్థితి తలెత్తక తప్పదని హెచ్చరించారు. అనంతరం సిపిఐ గుంటూరు జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించాలని కోరారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఉండటం లేదు.కానీ నిత్యావసర వస్తువులు కొనుగోలు చేద్దామంటే కొనలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.ధరలు తగ్గేవరకు సిపిఐ పోరాటాలు చేస్తుందని, ధరల స్థిరీకరణ చేస్తామన్న ప్రభుత్వాలు నేటి వరకు చేయలేదని,సామాన్యులకు అనుకూలంగా ధరలు ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం సిపిఐ గుంటూరు నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలను అదుపు చేయలేని చేతగాని ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ధ్వజమెత్తారు. డబుల్ ఇంజన్ సర్కార్ అని డబ్బాలు కొట్టుకునే ఈ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి అనేది దూసుకుపోతుందో లేదో కానీ నిత్యవసర సరుకులు ధరలు మాత్రం దూసుకుపోతున్నాయని ఎద్దేవా చేశారు.ఈ నిరసన ప్రదర్శనలో నగర కమిటీ సభ్యులు నూతలపాటి చిన్న, జి. సురేష్ బాబు,గుండెబోయిన లక్ష్మి,మంగా శ్రీనివాసరావు,బి.వెంకటేశ్వర రెడ్డి,చల్లా మరియదాసు,షేక్ వలి,శశి,ఆకిటి రామచంద్రుడు, రాయల వెంకటేశ్వర్లు,సుశీల, పద్మ, భారతి పద్మ, అప్పమ్మ, మొహిద్దీన్ పీరా,సిపిఐ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

